అక్కడ అధివసించి మేము, మాయెదుట నృత్యము చేయు తరంగలాసికా రమణీబృందము.

ఆమెను హృదయానికద్దుకొని, ఆమె పెదవులను ముద్దిడినాను. కంటికొలకులనుండి స్రవించి, పెదవుల తడుపు ఆమె బాష్పములు లవణమయములు. ఆమె పెదవులు మహామధురములు.

లావణ్యములైన తరంగాలను చుంబిస్తూ మహామధురములైన వెన్నెలలు.

## కన్ని

కురూపియైన ముష్టిబాలికను కొంచెం కరుణతో చూచి, ఎవరైనా గుప్పెడుగింజలుగాని, ఒకరాగిపైసగాని, మొహం అవతలతిప్పైనా, విసిరేస్తారు.

కొంచెం కనుముక్కుతీరు సరిగావున్న అమ్మాయి, యవ్వనంతో వుండి 'బాబూ! ఇవ్వాళ పొద్దుపొడిచినదగ్గరనుంచి ఒక్కపిడచైనా లేక మలమల మాడిపోతూవున్నాను. ఏమైనా ఇవ్వండి రాజా!' అంటే, 'ఛీ! నోరుముయ్. పోతరించున్నావ్, ఇంత పనీపాటా చేసి నాలుగురాళ్లు సంపాదించుకోకూడదూ?' అంటాడా మహారాజు.

అంతపనీఅయింది కన్నికి. రాయలసీమలో తిండి సరీగా వుందనా? పరువుగల కుటుంబాలే, దూరాన్ని గంజి చూచుకొని బ్రతుకుతున్నారు. అన్నమో రామచంద్రా! అంటే

అన్నమో రామచంద్రా! అని వానలరూపం మరిచిపోయిన పొలాలుకాసి ఆ మెడార్లు ప్రతిధ్వనిస్తాయి. చెఱువులవైపు చూసి పొలాలు, పొలాలవైపుచూసి చెరువులూ కంటతడి బెట్టటానికైనా నీళ్లులేక, వేడినిట్టూర్పులు విడుస్తాయి. మొక్క-బళ్ళకైనా ఒక్క పువ్వుపూయనియెండిన చెట్లు, కొట్టికడుపులో మంటచేసుకోనేందుకే పనికివస్తాయేమో!

## 2

కుటుంబాన్ని పోషించేభారం కన్నమ్మమీదే పడింది. గుత్తిస్టేషను వెనకపక్క ప్లాటుఫారంమీద నుంచుని, రైలు పొడుగునా తిరుగుతూ ముష్టెత్తుకొనే కన్నికి పైసలు, అణాలు రెండణాకాసులు, ఒక్కొక్కప్పుడు పావలా-కాసులుకురిపించేది రైళ్ళపెట్టెలన్నీ నిండివుండే సిపాయివీరులు. డబ్బులు వేస్తూ వికరాసికూతలు కూసేవారు. పళ్ళు పుచ్చుకుని ఆమె రొమ్ముల మీదా పొత్తికడుపుమీదా విసిరికొడుతూ హేళనచేసేవారు. కన్నితోపాటు ముష్టెత్తుకుంటూ తిరిగే పెంచెలమ్మ కన్నికన్న ఎక్కువడబ్బు సంపాదించేది కాంతులలో చూడని మర్యాదను నిలువునా సంపాదించేది. సిపాయీల అసభ్యపు అసహ్యపు మర్యాదనుభరించలేక కన్ని రైలుదగ్గిర ముష్టెత్తడం మానింది.

## 3

ఇన్నాళ్ళూ ఖర్చుపోను ముష్టివల్లకూడబెట్టి సంపాదించిన యిరవైరూపాయిలూ రెణ్నెల్లలో అయిపోయాయి, కాని కన్ని ఒక తెల్లనిపెద్దవెండినాణాన్ని మాత్రం అతిరహస్యంగా ఓచోట దాచుకుని పైకి తీసేదికాదు. ఆ నాణెము అమెరికా డాలరు వెండినాణెము. అది తనకిచ్చింది ఒకసిపాయి. మూడు

వందల జన్మలెత్తినా కన్ని ఆ సిపాయిని మఱచిపోలేదు. ఎంత పొడుగ్గా వున్నాడా కుఱ్ఱవాడు!! ఒకరోజున బొంబాయిమెకున్న పిన్సు గుత్తిస్టేషనులో చాలాసే పాగింది. యుధాప్రకారం సిపాయిలందరూ తనకు డబ్బ్యావేశారు, పళ్ళ్యాగిర వాటువేశారు. నానురొట్టెలుచ్చికుకొట్టారు. ఇంతలో ఓ సింహంలా ఆ మద రాసు నాయుళ్ళబ్బాయి ఊరకుక్కలు అల్లరిపెట్టే ఆవుదూడ దగ్గరకు వచ్చే గోమాతలా వచ్చాడు.

"నీపేరెవరు?"

"కన్నె అంటారు సామీ!"

"ఇదిగో కన్నీ! నీకుదా ఈ ముష్టి ఎందుకు?"

"చక్కని నీమొగంలో విషాదం కురవబోయే...ఏ... మొయిల్లా వుంది. నాన్‌దా మదాసు నాయిళ్ళకుఱ్ఱాణ్ని. ఆఫ్రికాలో జర్మనువాణ్ని చావకొట్టి అలసటవడి ఇంటికి నెలరోజులు సెలవుమీదదా-వస్తుంటిని. ఆ యుద్ధంలో ఒక అమెరికా సైనికుణ్నిదా, నాన్‌దా రక్షిస్తిని వాడిదేశంనాణెందా ఇది. బహుమతీ ఇచ్చినాడు. ఇది నీదగ్గిర గుర్తుగా వుంచుకో. ఈ దుడ్డు తీసికొని శేపణ్నించి ముష్టిదా మానెయ్యి" అని తన చేతిల్లో ఇన్ని రూపాయినోట్లు. ఒక డాలర్ నాణెము పెట్టి కదలబోతూన్న రైలెక్కి మాయమైపోయాడు.

## 4

ఆ మర్నాడునుంచి కన్ని ముష్టిమానింది. తమపశుత్వ ఆకలిని తీర్చుకోడానికి ఆ బాలికను తమ పక్కలపైకి రమ్మని పలువురు అశించారు. పలువురు కన్నులతో కబళించారు. ఆరు కడుపులున్న తనకుటుంబాన్ని రక్షించుకోడానికి ఆవిధంగా

ధనం సంపాదించే సులభమార్గాన్ని కన్నె మైలుమారమైనా రానిచ్చిందికాదు. రహస్యంగా దాచుకున్న ఆ డాలసువాణెం కన్నుల కద్దుకొనేది.

"ఏదారి వచ్చావో?
ఏదారి పోయావో
నీదారి నీదిరా!
నాకు దారే లేదురా"

గొణుగుకొనేది. అప్పటికి మూడురోజులనుంచి ఆ కుటుంబానికి తిండిలేదు. తల్లీ తండ్రీ అందరూ "మాయముండకు మానాభిమానా లొచ్చాయంట" అని తిట్టారు. తిండిలేక నీరసపడిపోయిన కన్ని కదలదు. రైళ్ళు వస్తున్నాయి పోతున్నాయి. ఊళ్ళోవున్న బస్సుడ్రైవర్లు, మంగలిషాపువాళ్ళు, హోటలుపనివాళ్ళు ఈ చిక్కిపోయిన బక్కముండ ఎవరిక్కావాలి! అని చక్కాపోయారు. వారిక్కావలసినా, కన్ని సిద్ధంగావుందా! దెబ్బతిని చచ్చిపోయే పెద్దపులిలా వాళ్ళని చీల్చి చెండాడి, చచ్చిపోయివుండును కన్ని. ఆ రాత్రల్లా వారున్న గుడిసె పక్క అతిఆకలిమత్తులో చావుబ్రతుకులసంధ్యలో సర్వప్రపంచమూ మరిచి పడివుందికన్నె. తెల్లవారుతూంది. "కన్నె ఎక్కడా?" అని ఒక గంభీరకంఠం వినబడింది. అంతటి శల్యావశిష్టావస్థలోనుంచి, కోటిఆనందాలతో ఆ కంఠం ఆనమాలుపట్టిన కన్నె 'ఇక్కడేవున్నాను నాయుడుబావా!' అని కాకలీస్వనంతో జవాబిచ్చింది. ఒక్కఛంగున రామస్వామి నాయుడు ఆ బాలిక దగ్గిరకు ఉరికాడు. ఎముకల పోగైన కన్నెను తనహృదయాని కదు

ము కొన్నాడు ఆ కౌగిలింత సంజీవి. ఆతని హృదయము సంజీవి పర్వతము.

# 5

రామస్వామినాయుడు వాళ్ళింట్లో పదిరోజులున్నాడు. ఊళ్లో చిన్నయిల్లు అద్దెకుతీసుకొని అక్కడ పరివేశ పెట్టించాడు. నీళ్లు పోయగా పసిమిపొంది మిలమిలలాడిన జాజిచెట్టులా కన్ని వెనకటి అందంఅంతా తెచ్చుకుంది.

"చిన్నతనాన్నుంచీ బస్సులదగ్గిరదా ముష్టిఎత్తేవాణ్ణి కన్నీ! అటునుంచి నేనూ ఇక్కడ నువ్వూ నదుల్లా కలిస్తిమి రైలునుంచి చూచిన నాకు, నువ్వు ఏనాడో తప్పిపోయిన నేస్తు రాలివిడా కనిపిస్తివి"

రామస్వామి కన్నికు అందాలమెడచుట్టూ మూడుముళ్లూ వేసినాడు. మటి పదిరోజులికి రామస్వామి యుద్ధానికి వెళ్ళిపోయినాడు. దేవుడైన తన రామస్వామిని తలుచుకుంటూ నెల నెలకూ ఆతడు పంపించే ఐశ్వర్యంతో కుటుంబాన్ని రక్షించుకుంటూ ఆతడుతప్ప ఇతరమేలేని అతనికొరకై పదిదినాల కిందటివరకూ కన్ని కనిపెట్టుకొనేవుంది.

"ఇటలీయుద్ధము నెగ్గాము. నాకుడిచేయి ఇటలీకి అర్పించాను. కాని ఆరోగ్యము మహా సముద్రంలావుంది. నిన్ను గట్టిగా కౌగిలించుకొనేందుకు ఒకచేయిలేదు కన్నీ!" అని రామస్వామి చెల్లిగాము. నా ప్రాణమే అయిన నా సామికి నేను ఒకచేయికాలేనా! అని కన్ని అనుకుంది.